తెలుగు దినపత్రిక
https://aksharagalam.com

# అక్షరగళం

నిజం.. నిర్భయంగా

హైదరాబాద్ | బుధవారం, మార్చి 4, 2026 పేజీలు 8 /aksharagalam.com సంపుటి : 14 సంచిక : 7 వెల : 3/-

## టెహ్రాన్ నుంచి భారత విద్యార్థుల తరలింపు



టెహ్రాన్: ఇరాన్–అమెరికా యుద్ధంతో తీవ్ర భయాందోళనలు నెలకొన్న ఇరాన్ రాజధాని టెహ్రాన్ నుంచి చాలామంది భారత విద్యార్థులను ఇతర సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు ఆ దేశంలోని మన దౌత్య కార్యాలయం మంగళవారం తెలిపింది. రవాణా, ఆహారం, ఇతర సదుపాయాలు కల్పించినట్టు పేర్కొంది. అయితే కొద్దిమంది విద్యార్థులు వేరే ప్రాంతానికి రావడానికి అయిష్టత వ్యక్తం చేశారని, తాము టెహ్రాన్‌లోనే ఉంటామని చెప్పారని తెలిపింది. యుద్ధం కారణంగా ఏర్పడే ముప్పును తప్పించడానికే విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్నట్టు పేర్కొంది.

## విద్యావ్యవస్థలో మార్పులపై
# ప్రజలకు అవగాహన

- 99 రోజుల కార్యాచరణలో అందరూ భాగస్వామ్యం కావాలి
- ఈ 99 రోజులు కలెక్టర్లు జిల్లా వీడి రావద్దు
- మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు సకాలంలో బిల్లుల చెల్లింపు
- గ్రామస్థాయి నుంచి ప్రజాప్రతినిధుల భగస్వామ్యం ఉండాలి
- కలెక్టర్ల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు

**హైదరాబాద్,ప్రభాత సూర్య :**రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై లబ్దిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సచివాలయంలో కలెక్టర్లతో సీఎం సమావేశమయ్యారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశర చేశారు. 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని సీఎం పిలుపునిచ్చారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి.



2లో





## పరస్పర దాడులతో దద్దరిల్లుతున్న
# పశ్చిమాసియా

### ఇజ్రాయిల్ దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు..టెహ్రాన్ లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబుల దాడి

- కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్–రేజా హతమైనట్లు ప్రకటన
- ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడి
- యూఏఈలో చమురు కేంద్రంపై కూడా
- లెబనాన్‌లో ఇజ్రాయెల్ భూతల పోరు
- అవసరమైతే ఇరాన్‌లో కూడా: ట్రంప్
- టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణుల వర్షం
- ఐఆర్‌జీసీ కమాండ్ సెంటర్ కూడా: యూఎస్

**టెహ్రాన్ :** ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. వరుస బాంబు దాడులతో దద్దరిల్లుతున్నాయి. పశ్చిమాసియాలో నాలుగో రోజు కూడా దాడులు, ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ మిసైళ్లతో విరుచుకుపడుతోంది. ఇరాన్ రాజధాని నగరం టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడులను ఉధృతం చేసింది. సోమవారం రాత్రి పక్కా ఇంటిలిజెన్స్ సమాచారంతో టెహ్రాన్ నడిబొడ్డున ఉన్న పలు కీలక ప్రాంగణాలపై దాడులు జరిపామని, అధ్యక్ష కార్యాలయం, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ భవనంపై బాంబులు జారవిడిచామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తెలిపింది. ఇదే ఏరిపాయాలోని ఇరాన్ మిలటరీ అధికారులకు శిక్షణ ఇచ్చే సంస్థపైన, ఇతర మౌలిక సదుపాయాలపైన కూడా దాడి చేసినట్టు చెప్పింది. కాగా, తమ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో పాటు పలువురు సైనిక ఉన్నతాధికారులను కోల్పోవడంతో ఇరాన్ సైతం ప్రతీకార దాడులు కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. రియాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని ఇరాన్ డ్రోన్ ఒకటి మంగళవారంనాడు ఢీకొంది.

2లో

## మూసీ ఒడ్డున భారీ
# అక్రమ నిర్మాణం

- నార్సింగ్‌లో నిర్మాణంలో ఉన్న వెంచర్ వద్ద ధర్న
- కవిత ధర్నాను అడ్డుకున్న పోలీసులు
- హైడ్రాకు అక్రమాలు కనిపించడం లేదా అని ప్రశ్న

**హైదరాబాద్,ప్రభాత సూర్య :**హైడ్రాకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమ వెంచర్లు కనిపించడం లేదా అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. నార్సింగిలోని ఓ వెంచర్ వద్ద స్థానికులతో కలిసి ఆమె ధర్నా చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకొని పోలీసు వాహనాల్లో తరలిస్తుండగా.. జాగృతి కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, జాగృతి కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది. అంతకుముందు మూసి నది పక్కన నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌పై కవిత ఆరోపణలు చేశారు.





### ఏజెన్సీ, చిత్తూరుల్లో ఏనుగుల సమస్య పరిష్కరించాం

హనుమాన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన డిప్యూటీ సిఎం

2లో

### రాజ్యసభకు బిజెపి అధ్యక్షుడు

బీహార్ నుంచి ఎంపిక చేసిన బిజెపి

మొత్తం 9మంది అభ్యర్థులను ప్రకటించిన పార్టీ

## తెలంగాణలో అప్పు చేయకుండా
# పూటగడవని స్థితి



- ఖజానా ఖాళీ పేరుతో హామీలకు ఎగనామం
- ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ

## రాజ్యసభ రేసులో నలుగురు బిసి నేతలు

### ఆ ఇద్దరు ఎవ్వరో నేడు తెలుస్తుంది: పిసిసి చీఫ్



2లో



## వేసవి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ప్రణాళిక

- ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్, :** మంగళవారం ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్‌ను (మిగతా 2వ పేజీలో)

# పరస్పర దాడులతో దద్దరిల్లుతున్న పశ్చిమాసియా

(మొదటి పేజీ తరువాయి)

దీంతో మంటలు చెలరేగాయి. అయితే స్వల్పనష్టమే జరిగినట్టు సౌదీ అరేబియా తెలిపింది. కువైట్‌లోని అమెరికా ఎంబసీని కూడా ఇరాన్ డ్రోన్ ఢీకొనడంతో తాత్కాలికంగా ఎంబసీని మూసివేశారు. కాగా, ఇరాన్ దాడులపై ట్రంప్ మంగళవారంనాడు మరోసారి హెచ్చరికలు చేశాయి. సుదీర్ఘమైన దాడులకు తాము సిద్ధమని, తొలుత నాలుగు, ఐదు వారలు అనుకున్నప్పటికీ అంతకంటే ఎక్కువ రోజులు కొనసాగించే సత్తా కూడా తమకుందని చెప్పారు.

తాజా దాడుల్లో ఇరాన్ కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా మృతి చెందినట్టు 'ది స్పెక్టేటర్ ఇండెక్స్' వెల్లడించింది. రెండు రోజుల క్రితమే ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ సనీర్జాదే ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందాడు. దీంతో వెంటనే కొత్త రక్షణ మంత్రిగా అల్-రేజా బాధ్యతలు చెపట్టారు. అల్ రేజా ఇంతకుముందు డిప్యూటీ రక్షణ మంత్రిగా ఉండేవారు. తాజాగా అల్‌రేజా కూడా తమ దాడుల్లో మరణించినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం అధికారికంగా ఈ వార్తను ధ్రువీకరించలేదు. ఇరాన్‌లోని సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలు, అణుశుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో ఇరాన్‌లోని నటాంజ్ అణు శుద్ధి కేంద్రంపై దాడి జరిగినట్టు ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. తాజాగా ఈ దాడిని ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఎంఇం) ధ్రువీకరించింది.



దాడుల తర్వాత సేకరించిన హై రిజల్యూషన్ ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించామని, నటాంజ్ న్యూక్లియర్ సైట్ వద్ద స్టక్చ్రరల్ డ్యామేజ్ జరిగిందని తెలిపింది. ఫెసిలిటీ ప్రవేశద్వారం వద్ద ఉన్న భవంతులకు నష్టం జరిగినట్టు కనిపిస్తోందని పేర్కొంది. అయితే రేడియేషన్ లీక్ అయిన సంకేతాలు ఏమీ లేవని వెల్లడించింది. ఇజ్రాయెల్ గత ఏడాది ఇరాన్‌పై 12 రోజుల పాటు దాడి జరిపింది. ఆ దాడిలో నటాంజ్ అణుశుద్ధి కేంద్రానికి భారీ నష్టం వాటిల్లింది. ఆ సమయంలో అమెరికా సైతం నటాంజ్, మరో రెండు అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. తాజాగా మరోసారి నటాంజ్ న్యూక్లియర్ సైట్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడి చేసినట్టు ఐఏఈఏలో ఇరాన్ రాయబారి ఆదివారంనాడు వెల్లడించారు. అయితే దీనిని ఐక్యరాజ్యసమితి అణు నిఘా సంస్థ డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రాస్సీ తోసిపుచ్చారు. దాడి జరిగిందనడానికి ఎలాంటి సాక్ష్యం లేదన్నారు. వాస్తవ సమాచారం కోస ఇరాన్ న్యూక్లియర్ రెగ్యులేటరీ అథారిటీని సంప్రదిస్తున్నట్టు చెప్పారు. కాగా, ఇజ్రాయెల్ దాడులు మొదలు పెట్టినప్పటి నుంచి ఇంతవరకూ 787 మంది పౌరులు మరణించినట్టు ఇరాన్ అధికారులు తెలిపారు. వీరిలో ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ, ఆయన కుటుంబానికి చెందిన మరో నలుగురు, పలువురు సైనిక ఉన్నతాధికారులు ఉన్నారు. ఇజ్రాయెల్ దాడిని దురాక్రణ చర్యగా అభివర్ణించిన ఇరాన్.. వెనక్కి తగ్గేదిలేదని, ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించింది.

# ఏజెన్సీ, చిత్తూరుల్లో ఏనుగుల సమస్య పరిష్కరించాం

అమరావతి,మార్చి 3 :రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్యను పరిష్కరించామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. మంగళవారం వన్యప్రాణుల సంరక్షణ కోసం ఎపి ప్రభుత్వం 'హనుమాన్' ప్రాజెక్టు ప్రారంభోత్సవంను మంగళగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు అని చెప్పారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టును చేపట్టామన్నారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవ - వన్యప్రాణుల సంఘర్షణను నివారించి, సహాయం అందించే 'హనుమాన్' ఫౌండేషన్ ప్రాజెక్టును డిప్యూటీ సీఎం ప్రారంభించారు. జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్‌ను కూడా ఆవిష్కరించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అటవీ శాఖ చరిత్రలో నేడు కీలకమైన రోజన్నారు.



హనుమాన్ ప్రాజెక్టు ద్వారా మానవ - వన్యప్రాణి సంఘర్షణను తగ్గించడమే లక్ష్యమని చెప్పారు. వన్యప్రాణుల వల్ల పంట నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఈ ప్రాజెక్టు సహాయపడుతుందని తెలిపారు. ఏదైనా ఘటన జరిగిన వెంటనే స్పందించి సహాయ చర్యలు చేపట్టడం, పరిహారం అందించడం హనుమాన్ ఫౌండేషన్ బాధ్యత అని డిప్యూటీ సీఎం వివరించారు. ప్రాజెక్టులో 100 వాహనాలను అటవీ శాఖకు అందించామని పవన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 19 అత్యవసర సహాయ బృందాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఏడు చోట్ల అత్యవసర చికిత్స, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వన్యప్రాణుల దాడుల్లో గాయపడిన, మరణించిన వారికి 4 కోట్ల రూపాయల పరిహారం చెల్లించామన్నారు. మార్కెట్ విలువ ఆధారంగా పంట నష్ట పరిహారం ఇస్తున్నామని వెల్లడించారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తెచ్చి అడవి ఏనుగులను కట్టడి చేశామని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వన్యప్రాణి సంరక్షణను బాధ్యతగా చేపట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ భూమిపై మనుషులతో పాటు జంతువులకూ స్థానం ఉందని ఆయన అన్నారు. హనుమాన్ ప్రాజెక్టును పకడ్బంధీగా రూపొందించిన అటవీ శాఖ అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ ప్రాజెక్టులో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కూడా తీసుకుంటామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. కార్యక్రమంలో అటవీ శాఖ ఏర్పాటు చేసిన వన్యప్రాణుల సంరక్షణ ప్రదర్శనను పవన్ తిలకించారు. అటవీ వన్యప్రాణి సంరక్షణలో పాలుపంచుకున్న అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా అటవీ శాఖకు రెస్క్యూ వాహనాలు, అంబులెన్సులను డిప్యూటీ సీఎం పవన్ అందజేశారు.

# రాజ్యసభ రేసులో నలుగురు బిసి నేతలు

**హైదరాబాద్ :** రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా? లేదా ఇద్దరికి ఇస్తారా అనేది బుధవారం తెలుస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు. తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు. నమ్ముకున్న సిద్దాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్దాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. తామైనా, మావోయిస్టులయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశామని.. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# తెలంగాణలో అప్పు చేయకుండా పూటగడవని స్థితి



**హైదరాబాద్ :** అప్పు చేయకుండా పూటగడవని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి లేఖలో తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని తెలిపారు. ఖజానా ఖాళీ అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఇటీవల ఓ సభలో కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ. 1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధమని చెప్పారని గుర్తుచేశారు. దీన్ని బట్టి చూస్తే.. 'రాష్ట్ర ఖజానా నిల్.. పార్టీ నాయకుల జేబులు ఫుల్'గా ఉన్నాయని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణ అభివృద్ధికి దాదాపు రూ. 12 లక్షల కోట్లు మేర నిధులు కేటాయించిందని కేంద్రమంత్రి వివరించారు. ఇందులో పన్నుల వాటా రూ. 2.5 లక్షల కోట్లు, రహదారులు రూ. 1.85 లక్షల కోట్లు, రైల్వే బ్జడెట్ కేటాయింపులు రూ. 36000 కోట్లకు పైగా, రైల్వే పనులకు మరో రూ. 50,000 కోట్లు, ఉపాధి హామీ రూ. 40,000 కోట్లు, విద్యుత్ ప్రాజెక్టులు రూ. 12,000 కోట్లు, పీఎం కిసాన్ నిధులు రూ. 14,000 కోట్లు, ఉచిత రేషన్ రూ. 50,000 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం రూ. 80,000 కోట్లు, విద్య.. క్రీడలకు రూ. 21,000 కోట్లు, ఆరోగ్య సంరక్షణకు రూ. 9,000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేందప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో రైతుల నుంచి వరి సేకరణకు రూ. 2.6 లక్షల కోట్లు, పత్తి సేకరణకు రూ. 60,000 కోట్ల కనీస మద్దుత ధర చెల్లించినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక సంస్థల ద్వారా రూ. 10 లక్షల కోట్ల ఋణాలు అందించారని చెప్పారు. 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్(÷ూం÷ూఅఐ) పథకం కింద వడ్డీ రహిత ఋణాలుగా రూ. 10,000 కోట్లు పైగా ఇచ్చి మూలధన ప్రాజెక్టులకు సహకరించారని కేంద్రమంత్రి వివరించారు. ఈ నిధులతో మురుగునీటి నాళాలు, రోడ్లు, రైల్వేలు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, మెడికల్-నర్సింగ్ కాలేజీలు, పాఠశాలలు, హాస్టళ్లు, పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి - మూసీ నది అనుసంధానం, మూసీ నది సుందరీకరణ, స్మార్ట్ సిటీ మిషన్‌లో రాష్ట్ర వాటా నిధులు, వరదల వలన పాడైపోయిన నిర్మాణాల పునరుద్ధరణ, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో రాష్ట్ర వాటా నిధులు వంటి అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులను ఖర్చు చేశారు.



# హోళి సంబురాల్లో చిన్నారుల ఆనందం

సిటీబ్యూరో,హైదరాబాద్ అక్షరగళం నేటి దినపత్రిక : హోళి అంటేనే రంగులతో కూడిన సంబురాల హరివిల్లు.తీరొక్క రంగులు చల్లుకుంటూ పిల్లలనుండి పెద్దల వరకు ఎంతో ఆనందోత్సాహాల నడుమ జరుపుకునే పండుగకు ప్రతీక ఈ హోళిపండుగ..కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పద్మనగర్ ఫేజ్ 2లోగల వాగ్దేవి రెసిడెన్సీ అపార్ట్మెంట్ లో చిన్నారులు మంగళవారం హోళిపండుగను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు..పిల్లల కేరింతల నడుమ ఎంతో ఉత్సాహంతో హరివిల్లులోని రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ ఆటపాటలతో హోరెత్తిస్తూ సరదాగా గడిపారు.అపార్ట్మెంట్ లో ఎర్పాటుచేసిన డీజే సౌండ్స్ కు డ్యాన్స్ లు వేస్తూ హోళిసంబరాల్లో మునిగితేలారు..

# విద్యావ్యవస్థలో మార్పులపై ప్రజలకు అవగాహన

విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లులు చెల్లించాలని సీఎం అన్నారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో అధికారులు, కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్యత అంశాలు, పాలనాపరమైన సంస్కరణలపై ఈ సందర్భంగా చర్చించారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.మరోవైపు పలువురు కలెక్టర్లపై సీఎం సీరియస్ అయ్యారు. కొంత మంది కలెక్టర్లు జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉండటం లేదన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి క్షేత్రస్థాయిలో అందుబాటులో లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. అలాంటి వారు తమ పని తీరు మార్చుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 99 రోజుల పాటు జిల్లా విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. ఈ గడువులోగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలనను పరుగులు పెట్టించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. 99రోజుల పాటు జిల్లాను విడిచి వెళ్లొద్దని సీఎం ఆదేశించారు. రాజధాని శివారు జిల్లాల కలెక్టర్లు.. సీఎస్ కె.రామకృష్ణారావు అనుమతి లేకుండా హైదరాబాద్ వస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో వేగం పెంచే లక్ష్యంతో ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పేరుతో 99 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేయబోతోందన్నారు. జిల్లాల్లో బాగా పని చేసిన కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజా మీటింగ్‌లో పనితీరు ఆధారంగా కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వనున్నారని ఆశించిన మేరకు పని తీరు చూపని కలెక్టర్లకు దిశానిర్దేశర చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు. ఈనెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను నిర్వహిస్తుంది.

# రాజ్యసభకు బిజెపి అధ్యక్షుడు

భారతీయ జనాతా పార్టీ 9 మంది అభ్యర్థుల పేర్లను మంగళవారం నాడు ప్రకటించింది. బిహార్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పోటీ చేయనున్నారు. బిహార్ నుంచి నితిన్ నబీన్, శివేష్ కుమార్,-అస్సాం నుంచి తారేష్ గోవాలా, జోగెన్ మోహన్,-ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మీవర్మ,-హర్యానా నుంచి సంజయ్ భాటియా,ఒడిశా నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్‌మోహన్ సామల్, సుజీత్ కుమార్,-పశ్చిమబెంగాల్ నుంచి రాహుల్ సిన్హాలను ఎంపిక చేసింది. సంజయ్ భాటియా 2019 నుంచి 2024 వరకూ కర్నాల్ లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆనయ కర్నాల్ నుంచి రికార్డు స్థాయిలో 6,56,142 ఓట్ల అధిక్యంతో గెలిచారు. జోగెన్ మోహన్ ప్రస్తుతం హిమంత బిశ్వా శర్మ ప్రభుత్వంలో రవాణా, హిల్ ఏరియాస్ డవలప్‌మెంట్, కో-ఆపరేషన్ తదితర శాఖలు నిర్వహిస్తున్నారు.

# వేసవి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ప్రణాళిక

తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను నమోదు చేసుకుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ వినియోగం గరిష్ఠంగా ఉంటుందని.. అందుకు తగిన అవసరాల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. కోతలు లేకుండా.. ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు.

# మూసీ ఒడ్డున భారీ అక్రమ నిర్మాణం

మధ్యాహ్నం నుంచి ఆ వెంచర్ వద్దే బైఠాయించారు. సాయంత్రం సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులోనే ధర్నా కొనసాగించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చే వరకు కదిలేది లేదని స్పష్టం చేశారు. మూసీని ఆనుకుని భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. పేదల ఇళ్లు కూలుస్తూ రియల్ ఎస్టేట్‌వెంచర్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ నార్సింగి పరిధిలోని మూసీ నదిని ఆక్రమించి శ్రీ ఆదిత్య లగ్జరీ అపార్ట్‌మెంట్స్ నిర్మిస్తున్నారని కవిత ఆరోపించారు. నది పరివాహక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ఈ వెంచర్ సాగుతోందని ఆమె మండిపడ్డారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ ప్రాజెక్టుపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో సామాన్యుల ఇళ్లను తొలగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ భారీ వెంచర్‌ను ఎందుకు చూడటంలేదని ఆమె నిలదీశారు.




# కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తల్లి మృతి పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి మార్చి 3 (అక్షర గళం) మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృమూర్తి మంగమ్మ మంగళవారం ఉదయం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవును పరామర్శించారు. అనంతరం మంగమ్మ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే వెంట పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

# కాలనీ అభివృద్ధిలో అసోసియేషన్ సభ్యులు పాటుపడాలి

### శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ

అక్షర గళం, శేరిలింగంపల్లి : కాలనీ అభివృద్ధిలో అసోసియేషన్ సభ్యులు పాటుపడాలని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ అన్నారు. శంషిగూడ డివిజన్ పరిధిలోని దత్తాత్రయ కాలనీ ఫేస్ 2 లో జరిగిన కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా గెలుపొందిన ఎ. భాస్కర్ కాలనీ వాసులతో కలిసి శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ ని, డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని , యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడుకి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ కమిటీ ని ఏర్పాటుచేసుకుని కార్యవర్గ సభ్యులందరు సమిష్టిగా కలిసి పనిచేస్తూ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్, నిరంజన్ గౌడ్, సత్యనారాయణ, రాంచందర్, ప్రభాకర్, వేణు, పల్లి రాజు, సాంబశివరావు, దాస్, వాసు, శ్రీను, యండి. జాహిరుద్దీన్, వెంకటస్వామి, కుమార్, సంతోష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# చాంద్ పాషా కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్

### ::: ఠాగూర్ బాలాజీ సింగ్




కల్వకుర్తి మార్చి 3 (అక్షర గళం) కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ ఉప సర్పంచ్ నిజామొద్దీన్ తండ్రి చాంద్ పాషా సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ మంగళవారం మాచర్ల గ్రామానికి వెళ్లి వారి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సుధాకర్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి , యూసుఫ్ బాబా విశ్వేశ్వర్,వెంకటయ్య,శీను, గౌస్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండుగ హిందూ సంప్రదాయాలలో ప్రత్యేక స్థానం

### ::: ఏబీవీపీ జిల్లా కన్వీనర్ భరత్



అక్షర గళం, కూకట్ పల్లి : హోలీ పండుగ హిందూ సంప్రదాయాలలో ప్రత్యేక స్థానం కలిగినదని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ భరత్ అన్నారు. హోలీ పండుగ సందర్భంగా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో హోలీ పండుగను విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థినులు, విద్యార్థులు , ఏబీవీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందంగా హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రహ్లాదుడు భక్తి, హోలిక దహనం ద్వారా చెడుపై మంచికి కలిగిన విజయాన్ని సూచించే ఈ పండుగ, సత్యంధర్మం ఎల్లప్పుడూ గెలుస్తాయనే సందేశాన్ని ఇస్తుందన్నారు. వసంత ఋతువు ఆరంభాన్ని సూచించే హోలీ, మనుషుల మధ్య భేదాలను తొలగించి స్నేహం, ప్రేమ, ఐక్యతను పెంపొందించే సామాజిక పండుగగా భావిస్తారు. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. "యువశక్తి దేశశక్తి" అనే నినాదంతో విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో ముందుండాలని సూచించారు.స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆయన చెప్పినట్లుగా "ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్య వరాన్నిబోధత" (లేచి నిలబడి, లక్ష్యం సాధించే వరకు ఆగవద్దు) యువత ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగాలని నాయకులు పేర్కొన్నారు. శారీరక దృఢత్వం, మానసిక బలం, సద్గుణాలు కలిగిన యువతే బలమైన భారతాన్ని నిర్మించగలదని వారు తెలిపారు.హోలీని పర్యావరణానికి అనుకూలంగా, సురక్షితంగా జరుపుకోవాలని, సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలన్నారు. నీటి వృథాను నివారించాలని ఏబీవీపీ యూనిట్ విద్యార్థులకు సూచించింది.ఈ కార్యక్రమంలో ఎబివిపి కార్యకర్తలు విశ్వవిద్యాలయ విద్యార్థులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి



### మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల

కుషాయిగూడ, మార్చి 3, (అక్షర గళం) : జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన కాప్రా ప్రెస్ క్లబ్ 489/2020 మంగళవారం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలుసు కోవడం జరిగింది.ముందుగా కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు ఎంపీ ఈటల రాజేందర్ కు శాలువా కప్పి సన్మానించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా పనిచే స్తున్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యద ర్శులు మెరుగు చంద్రమోహన్, ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధి కారి రామచంద్ర మూర్తి, సలహాదారులు ఎంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, యాపపురం రవి తదితరులు పాల్గొన్నారు.



## హోలీ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

### ::: ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి మార్చ్ 3 (అక్షర గళం) : చెడుపై విజయం సాధించిన పండుగ హోలీ పండుగ అని ప్రేమ ఐక్యత స్నేహానికి ప్రతీకైనా రంగురంగుల హోలీ పండుగ ను కల్వకుర్తి పట్టణ ప్రజలు హోలీ పండుగను ఘనంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మంగళవారం మీడియాకు తెలిపారు. కల్వకుర్తి పట్టణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.



## కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన గోలి శ్రీనివాసరెడ్డి

కల్వకుర్తి మార్చి 3 (అక్షర గళం) కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృమూర్తి గుర్క మంగమ్మ అనారోగ్యంతో మంగళవారం కన్నుమూశారు. రాష్ట్ర పుడ్డి కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించారు. టిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.



## వాగ్దేవి రెసిడెన్సి అపార్ట్మెంట్‌లో ఘనంగా హోళీ వేడుకలు

అక్షర గళం, కుత్బుల్లాపూర్ :హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని పద్మనగర్ ఫేజ్ 2, రోడ్ నెంబర్ 22లోని వాగ్దేవి రెసిడెన్సి అపార్ట్మెంట్ లో హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ఒక్కరిపై ఒక్కరు రంగులు చల్లుకుని సంబురాలు జరుపుకున్నారు.



## పాడేమోసి అంతక్రియలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి మార్చ్ 3 (అక్షర గళం): కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ మాతృమూర్తి మంగమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి ఈ విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బుధవారం కర్తాల్ మండలంలోని చల్లెంపల్లి గ్రామానికి వెళ్లి మంగమ్మ మృతి బాధాకరమని ఆమె పార్తివ దేహం పై పూలమాలలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మాజీ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు అనంతరం పాడే మోసి అంత్యక్రియలో పాల్గొన్నారు.



## కల్వకుర్తి ఎమ్మెల్యేకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

కల్వకుర్తి మార్చి3 (అక్షర గళం) కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి కసిరెడ్డి నారాయణరెడ్డికి హోలీ పండుగ ను పురస్కరించుకొని మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని ముఖ్య నేతలు హైదరాబాదులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో కలిసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్ డిసిసి ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆమనగల్ మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ గారు కల్వకుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు అశోక్ రెడ్డి కృష్ణా నాయక్ అలీమ్ రామకృష్ణ ఫరీద్ లక్ష్మణ్ నాయక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# హోలీ.. రంగేలి

## ఊరూవాడా సంబురాలు చేసుకున్న ప్రజలు

## చిన్నారులు, యువకుల కేరింతలు










ఆమనగల్లు, మార్చి 03 (అక్షర గళం): హోలీ వేడుకలను ప్రజలు ఆనందోత్సహాలతో జరుపుకొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గాల్లోని ప్రజలు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు హోలీ వేడుకల్లో యువత, మహిళలు, చిన్నారులు. ప్రజలు సరదాగా గడిపారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు, అధికారులు, వ్యాపారస్తులు, ప్రజలు సందడి చేశారు. మహిళలు, యువతులు ఆటపాటలతో ఒకరికొకరు హోలీ శు భాకాంక్షలు తెలుపుకొని రంగులు చల్లుకున్నారు. నృత్యాలు చేస్తూ పట్టణంలో, గ్రామాల్లో సందడిగా గడిపారు. పోలీసులు పలు చోట్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.





# గ్రామపంచాయతీ వాటర్ లైన్ మెన్ కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ : గోలి శ్రీనివాసరెడ్డి





కల్వకుర్తి మార్చ్ 3 (అక్షర గళం) : కల్వకుర్తి మండల మార్చాల గ్రామానికి చెందిన వాటర్ మ్యాన్ మునగ చెట్టు బాలస్వామి సోమవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి వెంటనే స్పందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మంగళవారం ఆయన మార్చాలా గ్రామానికి కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యంతో కలిసి  వెళ్లి బాలస్వామి నివాసంలో కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించిన గోలి శ్రీనివాసరెడ్డి, ఈ కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాలస్వామి సేవలను స్మరించుకుంటూ, గ్రామానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాచర్ల సర్పంచ్ కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కడల సంతోష్ మల్లేష్, నారాయణపూర్ మాజీ సర్పంచ్ అంజి నాయక్, వార్డు సభ్యులు ఆనంద్, బాలరాజు, మల్లేష్, నరేష్, అలాగే దీ=హా పార్టీ నాయకులు డొక్కా లింగం, రమేష్, కిషోర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ మార్చి 03 (అక్షర గళం) వెల్దండ మండల పరిధిలోని గాన్ గట్టు తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఒంటి గుడిసెతండాకు చెందిన వంకుడావత్ గణేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మృతుని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మృతిని కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు మాజీ ఎంపీటీసీ నాగుల్ నాయక్ 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ నారాయణపూర్ మాజీ సర్పంచ్ అంజి నాయక్ లచ్చిరాం నాయక్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు





## ఘనంగా హోలీ సంబరాలు

వెల్దండ మార్చి 03 (అక్షర గళం) వెల్దండ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రజలు ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు కిరాణా షాపుల నుండి వివిధ రకాల రంగులు కొనుగోలు చేసి మహిళలు యువకులు చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు  మహిళలు యువకులు ఆటపాటలతో ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకొని అన్ని పార్టీల నాయకులు మహిళలు యువకులు నృత్యాలు చేస్తూ ఆటపాటలతో అన్ని గ్రామాలలో ఆనందంగా గడిపారు



## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృమూర్తి మృతి

ఆమనగల్లు, మార్చి 03 (అక్షర గళం): కల్వకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ మాతృమూర్తి మంగమ్మ (90) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. కడ్తాల్ మండలంలోని చల్లంపల్లి గ్రామంలో ఉంటున్న మంగమ్మ వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ తుది శ్వాస విడిచినట్లు బీఆర్ఎస్ శ్రేణుల ద్వారా తెలిసింది. విషయం తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎంపీ రాములు, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసి బి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు మరియు టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీ నరసింహ రెడ్డి, ఠాగూర్ బాలాజీ సింగ్, ఎద్మ సత్యం, భాస్కర్ రెడ్డి, విజిత రెడ్డి, రాజు, నిర్మల శ్రీశైలం, పాపిశెట్టి రాము, గంప శ్రీనివాస్ గుప్తా, జోగు వీరయ్య, సర్పంచులు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



## హోలీ ప్రజల జీవితాల్లో సంతోషం.. ::: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, మార్చి 03 (అక్షర గళం): హోలీ పండుగ ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపి రంగులమయం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం హైద్రాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా ముదిరాజ్, డీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ, కల్వకుర్తి మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, జిల్లా నాయకులు అబ్దుల్ అలీమ్, తల్లోజు రామకృష్ణ, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, లక్ష్మణ్ నాయక్ లు మర్యాద పూర్వకంగా కలిసి స్వీట్స్ అందించి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎడిటోరియల్




కొలికపూడి తరచూ కాంట్రవర్సీకి కేరాఫ్ అవుతూ..పార్టీకి, క్యాడర్‌కు తలనొప్పిగా మారారన్న చర్చ జరుగుతోంది. వివాదాలే ఆయనను వెతుక్కుంటూ వస్తున్నాయో లేక ఆయనే కాంట్రవర్సీకి తెరలేపుతున్నారో తెలియదు కానీ..ఎమ్మెల్యే కొలికపూడి తీరు ఎప్పుడూ హాట్ టాపిక్ ఉంటోంది. పార్టీ తరపున బలమైన వాయిస్ వినిపించి..అధికారంలోకి వచ్చాక ఆయనే సమస్యగా మారారన్న టాక్ వినిపిస్తోంది. అధికార పార్టీలో ఉండి..స్వపక్షంలో విపక్షంలా సొంత ఎజెండాతో, తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఎప్పుడూ ఏదో ఒక వివాదానికి తెరలేపుతూ తాను చిక్కుల్లో పడటమే కాదు..పార్టీని కూడా ఇరకాటంలో పడేస్తున్నారు.

**ఎంపీ కేశినేని చిన్నితో వివాదం..వాట్సప్ స్టేటస్‌లతో రచ్చరచ్చ చేశారు. టీడీపీ పెద్దలు పలుసార్లు ఆయనను పిలిచి మాట్లాడారు. అధిష్టానం సీరియస్ కావడంతో అప్పుడప్పుడు సైలెంట్ అవుతున్నారు. తనకేం తెలియదు..ఏ కాంట్రవర్సీతో ఏ సంబంధం లేదన్నట్లుగా బిహేవ్ చేస్తున్నారు. సడెన్‌గా మళ్లీ ఏదో ఒక వాట్సప్ పోస్ట్, స్టేటస్‌తో వార్తల్లో నిలుస్తున్నారు**

# మారేది లేదంటున్న కొలికపూడి

కొలికపూడి.పరోక్షంగా ప్రభుత్వ పనితీరును విమర్శిస్తున్నట్లు వాట్సప్ స్టేటస్ పెట్టిన ఎమ్మెల్యే కొలికపూడి అధిష్టానం నుంచి చీవాట్లు తిన్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు పల్లె కన్నీరు పెడుతోంది అంటూ కొలికపూడి పెట్టిన పోస్టు కలకలం రేపింది. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ప్రభుత్వ పాలనను విమర్శించేలా పోస్టులు పెట్టి అధిష్టానం ఆగ్రహానికి గురయ్యారు ఎమ్మెల్యే.అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజు కొలికపూడిని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో మందలించినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయమై సీఎం సీరియస్‌గా ఉన్నారని, ఇకపైనా ఇలాగే వ్యవహరిస్తే ఎమ్మెల్యేగా గుర్తించడం కూడా మానేస్తామంటూ తేల్చి చెప్పారంటూ ప్రచారం జరిగింది. ఇది జరిగిన రెండు రోజులుకు మంత్రి నారా లోకేశ్ శాసనసభ్యులకు ఇచ్చిన విందులో కొలికపూడి కనిపించారు. దీంతో అధిష్టానంతో ఆయనకు సఖ్యత కుదిరిందనే అభిప్రాయం వ్యక్తమైంది.లేటెస్ట్‌గా కొలికపూడి పెట్టిన పోస్టు మరోసారి చర్చకు దారితీసింది. ఎప్పుడూ విలక్షణంగా పనిచేసే క్రమంలో వివాదాల్లో చిక్కుకుంటున్న ఎమ్మెల్యే కొలికపూడి ఈ సారి అత్యంత జాగ్రత్తగా వాట్సప్ పోస్టు రాశారు. అయితే ఆయన తన వాట్సప్ పోస్టులో వైసీపీ పార్టీ పేరు ప్రస్తావించడం తీవ్ర చర్చకు దారితీసింది.సీఎం చంద్రబాబు డైరెక్షన్స్ ప్రకారం బడ్జెట్‌పై సలహాలు సూచనల కోసం నియోజకవర్గంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని పెట్టాలని భావించిన ఎమ్మెల్యే..ఆ సమావేశానికి వైసీపీతో పాటు ఇతర పార్టీలను ఆహ్వానించారు. మిగతా కూటమి ఎమ్మెల్యేలకు భిన్నంగా కొలికపూడి వ్యవహరించడం చర్చనీయాంశం అయింది. ఈ విషయంపై పార్టీ అధిష్టానం నిలదీస్తే, తనకు రాజకీయంగా అనుభవం లేదని, ఎలా నడుచుకోవాలో మార్గనిర్దేశం చేయాలని సీనియర్లు తనకు సహకరించాలని కొలికపూడి కోరినట్లు వార్తలు వచ్చాయి.అయితే కొలికపూడి సహజ శైలినే ఆయనను కాంట్రవర్సీల్లోకి లాగుతుందన్న చర్చ జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో తనకు టికెట్ దక్కదేమోనన్న అసంతృప్తి ఒకటి అయితే..తన ఎజెండా ప్రకారం పనిచేసుకుంటూ పోవడమే కొలికపూడిని కాంట్రవర్సీల్లో పడేస్తుందని అంటున్నారు. గతంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల కోసం శిక్షణ, మార్గ దర్శకత్వం అందించిన ఆయన..ఆ తర్వాత ప్రజా ఉద్యమాల్లో పనిచేశారు. అమరావతి రైతుల పక్షాన గళమెత్తి నిత్యం టీవీ డిబేట్లలో కూర్చొని పాపులర్ అయిపోయారు.కానీ ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ఉన్న పాపులారిటీ పోయేలా బిహేవ్ చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు..పైగా ప్రజా ఉద్యమాల్లో ఉన్నప్పుడు సమస్యలపై ఎలా గళమెత్తినా నడుస్తుంది. కానీ అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ఏ నెగెటివ్ కామెంట్ చేసినా అది ప్రభుత్వానికి, సీఎంకు బ్యాడ్‌నేమ్‌ను తెచ్చి పెడుతుందని అంటున్నారు. అందుకే పబ్లిక్ వాయిస్‌గా సక్సెస్ అయిన కొలికపూడి..పొలిటీషియన్‌గా నిలదొక్కుకోలేకపోతున్నారన్న టాక్ వినిపిస్తుంది.ఏదైనా ఘాటుగా మాట్లాడటం ఆయన స్టైల్. పైగా పార్టీ అంతర్గత సమావేశాల్లో మాట్లాడాల్సిన అంశాలను బహిరంగ సభల్లో ప్రస్తావించి..పార్టీ కంటే తానే సుప్రీం అన్నట్లుగా కొలికపూడి వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఇప్పటికే లోకేశ్‌తో భేటీ అయి సఖ్యతతో ఉన్నట్లు కనిపించిన కొలికపూడిని..పూర్తిగా దారిలోకి తీసుకురావాలని కోరుతున్నారట తిరువూరు టీడీపీ నేతలు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఔట్‌రైట్‌గా పార్టీ లైన్‌లోకి వస్తారో.? లేక యథావిధిగా తన స్టైల్‌నే ఫాలో అవుతారో వేచి చూడాలి.

# దూసుకు వస్తున్న ఎఐ..అప్రమత్తతే ముఖ్యం !



భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశర చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే ఉన్నాం. అనేకమంది మేధావులు మనచెంత ఉన్నారు. ఎఐ కి సంబంధించిన అనేక విషయాలను అంతర్జాతీయంగా గుర్తించిన నిపుణులు మనవాళ్లలో ఉన్నారు. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే అవుతుంది. సవాళ్లను గుర్తించి, అందుకు సమాధానాలను వెతుక్కునే సమయమిది. ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడుతుందని అంటున్నారు. 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఎఐ సదస్సులో ఇదే విషయం చెప్పారు. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది. ఏఐ కేంద్రంగా ఇండియా మారుతోంది. ఏఐ అనేది ఓ పరివర్తన శక్తి. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది. ఏఐ అనేది యువత, భారత్‌కు కొత్త విశ్వాసం, ఆస్తిగా ఉంది. తొలినాళ్లలో ఏఐపై అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐని యువత ప్రయోజనకరంగా ఉపయోగిస్తోంది. వివిధ రంగాల సమస్యలకు ఏఐ పరిష్కారం చూపుతోందని మోదీ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. మన దేశంలో ఈ రంగ అభివృద్ధి కోసం ఇప్పుడిప్పుడే పరిశోధనలు మొదలయ్యాయి. మరోవైపు ఎఐ వద్ది పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను రూపొందించాల్సి ఉంది. దేశంలో ఉన్న యువశక్తిని సమర్థవంతంగా వినియోగిం చుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. అన్నింటికి మించి నిరుద్యోగానికి సవాల్‌గా మారిన ఐఎని ఎలా అధిగమించాలన్న దానిపై ప్రయత్నాలు జరగాలి.

ఎఐ దుష్ఫలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా ప్రధానంగా దుష్ఫలితాలను చర్చించాలి. ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది.

## విటమిన్ బి7 ఉండే ఈ ఆహారాలను తీసుకోండి.. ఆరోగ్యంగా ఉండండి..

మెరిసే, అందమైన, ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. దీని కోసం ఎన్నో రకాల ప్రయత్నాలు కూడా చేస్తూ ఉంటారు. ఖరీదైన నూనెలను, సీరమ్ లను వాడడం, హెయిర్ ప్యాక్ లను వాడడం వంటివి కూడా చేస్తూ ఉంటారు. అయినప్పటికీ చాలా మంది వారు కోరుకున్న జుట్టును పొందలేకపోతున్నారు. జుట్టు అందంగా, ఆరోగ్య వంతంగా ఉండాలంటే హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడ దంతో పాటు పోషకాహారాన్ని తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. జుట్టు పెరుగుదలకు విటమిన్ బి7 ఎంతో అవసరం. దీనిని బయోటిన్ అని కూడా పిలుస్తారు. జుట్టు, చర్మం, గోళ్ల ఆరోగ్యానికి ఈ విటమిన్ ఎంతో అవసరం. శరీరానికి విటమిన్ బి7 తగినంత అందినప్పుడు మాత్రమే జుట్టు ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. జుట్టు ఆరోగ్యంగా ఉండాల నుకునే వారు జుట్టు సమస్యలు ఎక్కువగా ఉన్నవారు బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. కనుక బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహరాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాల్లో గుడ్డు కూడా ఒకటి. ఇది జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. గుడ్డును ఉడికించి తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. బాదంపప్పులో కూడా బయోటిన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన కొవ్వులు అంది జుట్టు మెరుస్తుంది. చిలగడదుంపలను తీసుకో వడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీనిలో బయోటిన్ తో పాటు బీటాకెరోటీన్ సమృద్దిగా ఉంటుంది. వీటిని తినడం వల్ల తలచర్మ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఆహారంలో భాగంగా పాలకూరను తీసుకోవడం వల్ల అందమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. పాలకూరను తీసుకోవడం వల్ల బయోటిన్ తో పాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవి జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. సాల్మన్ చేపలను తీసుకోవడం వల్ల జుట్టు అందంతో పాటు ఆరోగ్యం కూడా పెరుగుతుంది. వీటిలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు తల చర్మాన్ని తేమగా ఉంచడంతో పాటు జుట్టు మెరిసేలా చేస్తాయి. పొద్దు తిరుగుడు గింజలు కూడా జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో సహాయపడతాయి. వీటిలో బయోటిన్ తో పాటు విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది.

## ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు !

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్‌ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్‌ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి.

# తొలి సెమీఫైనల్ నేడు

## కోల్‌కతాలో న్యూజిలాండ్‌దక్షిణాఫ్రికా పోరు
## అజేయంగా దూసుకొచ్చిన సఫారీలు
## స్పిన్ బలంతో కివీస్ సవాల్
## రాత్రి 7 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం

కోల్‌కతా, మార్చి 4: భారత్, శ్రీలంక వేదికలుగా నెల రోజులుగా జరుగుతున్న ×జజ వీవఅ'ం ు20 ఔశీతీశ్రీ్స జబజూ తుది దశకు చేరుకుంది. లీగ్, సూపర్-8 పోరులు ముగియడంతో ఇప్పుడు మిగిలింది మూడు మ్యాచ్‌లే. 20 జట్లు పోటీపడిన ఈ టోర్నీలో గ్రూప్-1 నుంచి దక్షిణాఫ్రికా, భారత్, గ్రూప్-2 నుంచి ఇంగ్లండ్, న్యూజిలాండ్ సెమీఫైనల్‌కు అర్హత సాధించాయి. నాకౌట్ దశలో తొలి సెమీఫైనల్‌గా బుధవారం రాత్రి దక్షిణాఫ్రికాన్యూజిలాండ్ జట్లు కోల్‌కతాలోని జు఺వఅ +ఖతీ఺వఅం వేదికగా తలపడనున్నాయి. టోర్నీలో ఇప్పటివరకు ఓటమి తెలియని దక్షిణాఫ్రికా జట్టు పూర్తి ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. మరోవైపు పడుతూ లేస్తూ సెమీస్ చేరిన న్యూజిలాండ్ కీలక మ్యాచ్‌లో సత్తా చాటాలని భావిస్తోంది. సఫారీలు ఈ టోర్నీలో సమతూకమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాయి. బ్యాటింగ్, బౌలింగ్‌లో స్థిరత్వం కనబరుస్తూ నాకౌట్‌కు దూసుకొచ్చాయి. ముఖ్యంగా మధ్యవరుసలో దూకుడు, పేస్ దాడి వారి బలంగా నిలిచింది. సెమీస్‌లో కూడా అదే ధోరణి కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. కివీస్ జట్టు స్పిన్ బలంపై ఎక్కువగా ఆధారపడుతోంది. మధ్య ఓవర్లలో స్పిన్నర్లు వికెట్లు సాధిస్తే మ్యాచ్‌పై పట్టు సాధించే అవకాశాలు ఉన్నాయి. కీలక సమయంలో అనుభవజ్ఞులైన ఆటగాళ్లు రాణిస్తేనే ఫైనల్ ఆశలు సజీవంగా ఉంటాయి. రసవత్తర పోరుకు రంగం సిద్ధమైంది. రాత్రి 7 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం కానుంది. విజేత జట్టు ఫైనల్‌కు అడుగుపెడుతుండగా, ఓడిన జట్టు టోర్నీకి వీడ్కోలు పలకనుంది. ఇప్పుడు అందరి దృష్టి కోల్‌కతాపైనే ఉంది.







# లారియస్ అవార్డుకు టీమ్‌ఇండియా నామినేట్

ఢిల్లీ: నిరుడు స్వదేశంలోనే జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌ను గెలుచుకుని సరికొత్త చరిత్ర లిఖించిన హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ఉమెన్ ఇన్ బ్లూ మరో ప్రతిష్టాత్మక అవార్డుకు నామినేట్ అయింది. అంతర్జాతీయ క్రీడల్లో ఆస్కార్‌గా భావించే అత్యంత ప్రతిష్టాత్మకమైన లారియస్ వరల్డ్ టీమ్ ఆఫ్ ది ఈయర్ 2026కు గాను షార్ట్ లిస్ట్ చేసిన జట్లలో టీమ్‌ఇండియా కూడా ఉంది. ఈ ఏడాది ఏప్రిల్ 20న మ్యాడ్రిడ్ (స్పెయిన్)లో జరుగబోయే అవార్డుల ప్రదానోత్సవంలో విజేతను ప్రకటిస్తారు. టీమ్ ఆఫ్ ది ఈయర్ జాబితాలో భారత జట్టు.. ఇంగ్లండ్ మహిళా ఫుట్‌బాల్ టీమ్, యూరోపియన్ రైడర్ కప్ టీమ్, ఒకాహోమా సిటీ థండర్, పారిస్ సెయింట్ జర్మన్ (పీఎస్‌జీ), మెక్‌లారెన్ మాస్టర్‌కార్డ్ ఫార్ములా 1 టీమ్‌తో పోటీని ఎదుర్కుంటున్నది. భారత్ నుంచి ఈ అవార్డును గతంలో సచిన్ టెండూల్కర్ ఒకసారి అందుకోగా రిషభ్ పంత్ తన గాయం నుంచి కోలుకుని మళ్లీ ఆటలోకి రీఎంట్రీ ఇచ్చిన ఏడాది నామినేట్ అయ్యాడు.



# భారత్‌లోనే వెస్టిండీస్ జట్టు

కోల్‌కతా: టీ20 ప్రపంచకప్‌లో భాగంగా మూడు రోజుల క్రితం కోల్‌కతా వేదికగా తమ ఆఖరి సూపర్-8 మ్యాచ్‌లో టీమ్‌ఇండియా చేతిలో ఓడిన వెస్టిండీస్ జట్టు.. టోర్నీ నుంచి నిష్క్రమించినా ఇంకా భారత్‌లోనే ఉంది. గల్ఫ్‌లో ఇరాన్ దాడుల నేపథ్యంలో పలు దేశాల్లో గగన తలాలు మూసివేయడంతో ప్రయాణ ఆంక్షలు అమల్లో ఉన్న విషయం తెలిసిందే. భద్రతా కారణాలతో విమాన సంస్థలు తమ సేవలను తాత్కాలికంగా నిలిపేశాయి. వెస్టిండీస్ చేరుకునేందుకు గాను ఆ జట్టు దుబాయ్ మీదుగా వెళ్లాల్సి ఉండగా ప్రస్తుతానికి అందుకు అనువైన పరిస్థితులు లేకపోవడంతో విండీస్ జట్టు భారత్‌లోనే ఆగాల్సి వచ్చిందని క్రికెట్ వెస్టిండీస్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు తాము ఐసీసీ, సం బంధిత ప్రభుత్వ అధికారులతో కలిసి పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని, తమ జట్టు భారత్‌లోనే సురక్షితంగా ఉందని వెల్లడించింది.

## అగ్రస్థానానికి మంధాన




దుబాయ్: భారత ఓపెనర్ స్మృతి మంధాన ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో మళ్లీ అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఆస్ట్రేలియాలో ఇటీవలే ముగిసిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో నిలకడగా రాణించిన స్మృతి.. 790 రేటింగ్ పాయింట్లతో దక్షిణాఫ్రికా సారథి లారా వోల్వార్ట్ (782)ను అధిగమించి మొదటి స్థానానికి దూసుకెళ్లింది. టాప్-10లో భారత్ నుంచి కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని 9వ స్థానంలో నిలిచింది.

## భారీగా పడిపోయిన బంగారం, వెండి




న్యూఢిల్లీ: గత కొన్ని రోజులుగా దూసుకుపోయిన బంగారం, వెండి ధరలు భారీగా పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర మంగళవారం ఒక దశలో 5 వేల డాలర్ల దిగువకు పడిపోయింది. చివరకు 225 డాలర్లు కోల్పోయి 5,088 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది. అలాగే వెండి కూడా ఐదు శాతం తగ్గి 82 డాలర్ల స్థాయిలో కదలాడుతున్నది. దీంతో దేశీయంగా పదిగ్రాముల గోల్డ్ ధర రూ.1.69 లక్షలకు పడిపోనుండగా, కిలో వెండి రూ.3 లక్షల దిగువకు చేరుకోనున్నది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అమెరికాలో మరోసారి ద్రవ్యోల్బణం భగ్గుమనే అవకాశాలుండటంతో ఫెడ్ వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలు ధరలు తగ్గడానికి మరో కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.

# పీఎఫ్ వడ్డీ రేటు ఈసారి 8.25%.. వరుసగా మూడో ఏడాది యథాతథం

న్యూఢిల్లీ, మార్చి 3 : ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ(ఈపీఎఫ్‌వో) వరుసగా మూడో ఏడాది ఉద్యోగుల భవిష్య నిధి డిపాజిట్లపై వడ్డీరేటును 2025-26 సంవత్సరం కోసం 8.25 శాతంగా ఖరారుచేసింది. గత ఏడాది ఫిబ్రవరిలో 2024-25 సంవత్సరం కోసం వడ్డీ రేటును 8.25 శాతంగా ఈపీఎఫ్‌వో కొనసాగించింది. 2022-23లో 8.15 శాతం ఉన్న వడ్డీ రేటును 2023-24 సంవత్సరానికి 8.25 శాతానికి స్వల్పంగా పెంచిన ఈపీఎఫ్‌వో వరుసగా మూడో సంవత్సరం కూడా ఇదే రేటును కొనసాగించింది. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మాన్సుఖ్ మాండవీయ నేతృత్వంలో సోమవారం సమావేశమైన సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీస్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఈపీఎఫ్ డిపాజిట్లపై 8.25 శాతం వడ్డీని జమచేయాలని సిఫార్సు చేసినట్లు మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. వడ్డీ రేటును కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన తర్వాత సభ్యుల ఖాతాల్లో వడ్డీని ఈపీఎఫ్‌వో జమచేస్తుందని పేర్కొన్నది. నిర్వహణలో లేని ఖాతాల మూసివేత కోసం ఓ పైలట్ ప్రాజెక్టుకు సీబీటీ ఆమోదం తెలిపింది. రూ.1,000 అంతకన్నా లోపు క్లెయిమ్ చేసుకోని బ్యాలెన్సులను చెల్లించేందుకు ఉద్దేశించిన ఈ పైలట్ ప్రాజెక్టు కింద ఎటువంటి దరఖాస్తు తీసుకోకుండా ఈపీఎఫ్‌వో సభ్యుల ఖాతాలో డబ్బు జమచేయడం జరుగుతుంది. ఇది విజయవంతమైన తర్వాత దీన్ని రూ.1,000 కన్నా ఎక్కువ బ్యాలెన్సు ఉన్న ఖాతాలకు వర్తింపచేయాలని ఈపీఎఫ్‌వో భావిస్తున్నది.




## బెంజ్ నుంచి సరికొత్త వీ-కారు

### ::ప్రారంభ ధర రూ.1.40 కోట్లు




న్యూఢిల్లీ, మార్చి 2: లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ బెంజ్ సరికొత్త మాడల్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. వీ-క్లాస్ పేరుతో విడుదల చేసిన ఈ కారు పెట్రోల్, డీజిల్ రకం ధర రూ.1.40 కోట్లుగా నిర్ణయించింది. ఆరుగురు కూర్చోవడానికి వీలుండే విధంగా డిజైన్ చేసిన ఈ వీ-క్లాస్ రకం తొలిసారిగా పెట్రోల్ ఇంజిన్‌తో రూపొందించింది. భద్రతా ప్రమాణాలు మెరుగుపర్చడంలో భాగంగా ఏడు ఎయిర్‌బ్యాగ్‌లు, యాక్టివ్ డిస్టేన్స్ అసిస్ట్ డిస్ట్రానిక్, యాక్టివ్ లేన్ కీపింగ్ అసిస్ట్, బ్లైండ్ స్పాట్ అసిస్ట్ 360 డిగ్రీల కెమెరా, డ్రైవింగ్ సైడ్ మరో కెమెరా, 12.3 ఇంచుల డిజిటల్ డిస్‌ప్లే, ఎలక్ట్రానిక్ స్టేబిలిటీ కంట్రోల్, వంటి ఫీచర్స్‌తో రూపొందించింది. రూ.5 లక్షలు చెల్లించి ఈ కారును దేశవ్యాప్తంగా ఉన్న కంపెనీ డీలర్ల వద్ద బుకింగ్ చేసుకోవచ్చునని సూచించింది.

# 1.52 కోట్లకు విమాన ప్రయాణికులు

ముంబై : దేశీయ విమానప్రయాణికులు భారీగా పెరుగు తున్నారు. జనవరి నెలలో 1.524 కోట్ల మంది ప్రయా ణించారని పౌర విమానయాన నియంత్రణ మండలి డీజీసీఏ తన నివేదికలో వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో ప్ర యాణించిన వారితో పోలిస్తే 4.36 శాతం పెరిగారని తెలిపిం ది. వీరిలో ఇండిగో, ఎయిర్ ఇండియా గ్రూపు, స్పైస్‌జెట్, ఆకాశ ఎయిర్ విమానాల్లో 1.46 కోట్ల మంది ప్రయాణి ంచారని తెలిపింది. పైలెట్లపై కఠిన నిబంధనల కారణంగా ఇం డిగో మార్కెట్ వాటా 4% తగ్గి 63.6 శాతానికి పడిపోయింది. గత నెలలో ఇండిగో 97.04 లక్షల మంది విమాన ప్రయా ణికులను తమ గమ్యస్థానానికి చేర్చింది. అలాగే ఎయిర్ ఇండి యా మార్కెట్ వాటా కూడా 3 శాతం తగ్గి 26.5 శాతానికి పరిమితమైంది. జనవరి నెలలో ఆకాశ ఎయిర్ రికార్డు స్థాయి 93.2 శాతం సీటింగ్ కెపాసిటీతో విమాన సర్వీసులను నడి పింది. ఇండిగో 87.7 శాతం సీటింగ్ కెపాసిటీ కలిగివున్నది. తక్కువ స్థాయిలో విమాన సర్వీసులు రద్దు అయ్యాయి.



# జై..జపాండి




ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు ఎంత అందంగా ఉన్నా.. వృథాయే అంటుంది జపాండి.



# అచ్చం అమ్మ చేయిలా..

అమ్మ అరచేయి పొట్ట మీద జోకొడుతుంటేనే బుజ్జి పాప నిద్రపోయేది. ఆ చేయి పక్కకు జరిగిందో నిద్రలేచే పిల్లలు ఎందరో. కానీ ఎంత సేపని చేయి తీయకుండా కూర్చోగలం. అలాంటి సందర్భాల్లో చక్కగా ఉపయోగపడేలా 'బేబీ స్లీప్ సూతింగ్ పామ్ పిల్లోస్' దొరుకుతున్నాయి. ఇవి అచ్చంగా నూలుతో చేసినవి. మనుషుల చేతిని పోలి ఉంటాయి. అంతేకాదు, మీద చేయి వేసినట్టే అనిపించేందుకు కాస్త బరువు జోడించి రూపొందిస్తున్నారు. అందువల్ల ఈ 'చేయి దిండు'ను పాపాయి మీద ఉంచితే తన మీద ఎవరో చేయి వేసుకుని పడుకున్న అనుభూతిని పొందుతారు. హాయిగా నిద్రపోతారు. జాకీ అనే మరో సంస్థ కూడా జాకీ హగ్ పేరిట ఈ తరహాలో పిల్లలను చుట్టేసేలా.. చేతులను పోలిన దిండ్లను తయారు చేస్తున్నది. ఇవి కూడా బిడ్డలను నిద్రపుచ్చడానికి పనికొస్తాయి. వీటితో ఇటు అమ్మ ఎంచక్కా పనిచేసుకోవచ్చు, పాపాయి హాయిగా బజ్జోవచ్చు. ఐడియా అదిరింది కదూ!



# వెండికి వెలకట్టలేం


చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా.


### వెండికి వెలకట్టలేం

చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా. ఇటీవల, ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో నిపుణులు రజతాన్ని ఆకాశానికి ఎత్తేశారు. గాలిలోని ఆక్సిజన్, సల్ఫర్ కణాల ప్రభావంతో వెండి రంగు మారుతుంది. కాబట్టి, గాలి చొరబడని సంచిలో వెండి వస్తువులను భద్రపరచాలి. ఒక్కో వస్తువును ఒక్కో కాగితంలో చుడితే.. వెండి పాత్రల మీద గీతలు పడకుండా కాపాడుకోవచ్చు. వెండిని భద్రపరిచే పాత్రలో ఓ బొగ్గు ముక్క లేదా సిలికా జెల్ ప్యాక్ కనుక వేస్తే.. అవి గాలిలోని తేమను శోషించుకుంటాయి. వెండి కళాత్మక వస్తువులకు వెల్వెట్ లేదా మైక్రోఫైబర్ ప్యాకింగ్ ఉత్తమం. రజతం అత్యుత్తమ పెట్టుబడి మార్గం కూడా. ద్రవ్యోల్బణాన్ని నిలువరించే శక్తి దీనికి ఉంది. ఆభరణాల మార్కెట్‌లో బంగారానికి ఉన్నంత ఆదరణ వెండికీ ఉంది. నిజానికి ట్రెండీ నగల తయారీ వెండితోనే సాధ్యం.

# గోడలపై..
# ఘోరారణ్యం!

బాల్కనీలో తోటలనూ, కుండీల్లో మొక్కలనూ పెంచడం కాదు.. గోడల మీద ఏకంగా అడవుల్ని సృష్టించండి. అతిథులను ఆశ్చర్యానికి గురిచేయండి. ఇదీ ఓ కళే. ఓ చిన్న ఫ్రేమ్‌తో సరిపెడతారా, మొత్తం గోడకు విస్తరిస్తారా అన్నది మీ ఇష్టం. 'మోస్ వాల్ ఆర్ట్' ఇప్పుడు ఇంటీరియర్ డిజైనింగ్‌లో సరికొత్త ట్రెండ్. కార్పొరేట్ ఆఫీసుల ముస్తాబులోనూ భాగం అవుతున్నది. మొక్కలు, ఎండు కొమ్మలు, చిన్నచిన్న రాళ్లు, ఎండిన వేళ్లు, 0పూలు.. ఇవే ముడిసరుకు. అంత ఓపిక లేనివారికి ఆన్‌లైన్‌లో రెడీమేడ్‌గానూ దొరుకుతున్నాయి. వీటివల్ల ఇంటికి కొత్త అందం వస్తుంది. ఆహ్లాదంగానూ అనిపిస్తుంది.







# 50 రోజులు పూర్తి చేసుకున్న మన శంకరవరప్రసాద్‌గారు

మెగాస్టార్ చిరంజీవి మరోసారి తాను మాస్-ఫ్యామిలీ ఎంటర్టైనర్లలో తిరుగులేని రాజు అని నిరూపించారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ పై సాహు గారపాటి, సుష్మితా కొణిదెల నిర్మించిన ఆయన లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మన శంకరవరప్రసాద్ గారు బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టడమే కాకుండా, ఈ రోజుల్లో చాలా అరుదుగా కనిపించే 50 రోజుల థియేట్రికల్ రన్ సాధించింది. ప్రస్తుతం ఇలు ప్రభావంతో థియేటర్ రన్స్ తగ్గిపోతున్న పరిస్థితుల్లో కూడా, జుజు5లో విడుదలైన తర్వాత కూడా ఈ చిత్రం థియేటర్లలో ప్రేక్షకులను అలరించింది. ఇలు ప్లాట్‌ఫారమ్ ZEE5 లో కూడా MSG ఆల్‌టైమ్ బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచి, పలు భాషల్లో నెంబర్ 1 ట్రెండింగ్‌గా కొనసాగడం ప్రజాదరణకు నిదర్శనం. ఈ చిత్రం రీజినల్ స్థాయిలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. చిరంజీవి, అనిల్ రావిపూడి కెరీర్‌లో తొలి 400 కోట్ల బ్లాక్‌బస్టర్‌గా రికార్డు సృష్టించింది. ఉత్తర అమెరికాలో దాదాపు 3.5 మిలియన్ డాలర్ల వసూళ్లు సాధించి గ్లోబల్ మార్కెట్‌లో కూడా తన పవర్ ని చాటింది. అలాగే బుక్‌మైషోలో 3.8 మిలియన్లకు పైగా టికెట్లు అమ్ముడవడం రీజినల్ సినిమాల్లో హయ్యస్ట్ రికార్డ్.

# సొంత ఊరులో పెళ్లి వేడుకలు జరుపుకున్న విజయ్‌దేవరకొండ



ఇటీవలే వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టిన హీరో విజయ్ దేవరకొండ తన సతీమణి రశ్మిక మందన్న, కుటుంబ సభ్యులతో కలిసి సొంత ఊరు తుమ్మపేటకు వెళ్లారు. నాగర్ కర్నూలు జిల్లాలోని బల్మూరు మండలంలో ఉన్న తుమ్మన్ పేట విజయ్ సొంతూరు. పెళ్లైన తర్వాత తొలిసారి అక్కడికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు విజయ్ దేవరకొండ. విజయ్ కుటుంబానికి తుమ్మన్ పేట గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ గ్రామంలో ఉన్న తమ స్వగృహంలో సత్యనారాయణ స్వామి వ్రతం జరుపుకున్నారు విజయ్. స్థానిక ప్రజలందరికీ విజయ్ కుటుంబ సభ్యులు పెళ్లి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - సొంత గ్రామంలో పెళ్లి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉంది. మా జంటకు ఆశీస్సులు అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మన గ్రామానికి చాలా మంచి పనులు చేయాలని ఉంది. ఒక్కొక్కటిగా చేసుకుంటూ వెళ్తాం. ఇక్కడ మాకు సొంత ఇళ్లు, పొలమూ ఉన్నాయి. ఇక నుంచి తరుచుగా మన గ్రామానికి వస్తాను. అచ్చం పేట డివిజన్ లో ఉన్న 44 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 9, 10వ తరగతి విద్యార్థులకు విజయ్ దేవరకొండ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున స్కాలర్ షిప్స్ అందిస్తాం అన్నారు.









# అల్లు శిరీష్ నయనికల ప్రీ వెడ్డింగ్ రిసెప్షన్

అల్లు వారి ఇంట పెళ్లి సందడి షురూ అయింది. శిరీష్-నయనికల వివాహం మార్చి 6న ఘనంగా జరగనుంది. పెళ్లికి ముందు రిసెప్షన్ వేడుకను భారీగా ఏర్పాటు చేశారు. దీనికి సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.

# ఆకట్టుకుంటున్న 'విశ్వనాథ్ & సన్స్' ఫస్ట్‌లుక్

సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న 'సూర్య46' చిత్రానికి 'విశ్వనాథ్ & సన్స్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. భారీ స్థాయి కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో మమిత బైజు, రాధిక శరత్‌కుమార్, రవీనా టాండన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'సార్/వాతి', 'లక్కీ భాస్కర్' వంటి వరుస విజయాలతో దూసుకుపోతున్న బ్లాక్‌బస్టర్ దర్శకుడు వెంకీ అట్లూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. గొప్ప కథకుడిగా, భావోద్వేగాలతో కూడిన రచనకు పేరుగాంచిన ఆయన, ఈ సినిమాతో మరో చిరస్మరణీయ అనుభూతిని అందించనున్నారు. విజయవంతంగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న 'విశ్వనాథ్ & సన్స్', జూలైలో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లో, ప్రేక్షకుల్లో భారీ అంచనాలు, ఉత్సాహం నెలకొనగా.. వాటిని రెట్టింపు చేసేలా త్వరలోనే టీజర్ విడుదల కానుంది.



# ఏప్రిల్ మొదటి వారంలో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు సిద్ధమవుతున్న "ఆర్ కే దీక్ష" సినిమా





ఆర్ కె ఫిలిమ్స్, సిగ్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ దర్శక నిర్మాతగా డి ఎస్ రెడ్డి సమర్పణలో ఢీ, జోడి ఫేమ్ అక్సఖాన్, అలేఖ్య రెడ్డి హీరోయిన్స్ గా, కిరణ్ హీరోగా నటిస్తున్న చిత్రం "ఆర్ కే దీక్ష". ఈ చిత్రంలో తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ ఇతర కీలక పాత్రలు పోషించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "ఆర్ కే దీక్ష" సినిమాను ఏప్రిల్ మొదటి వారంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో

**దర్శకనిర్మాత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ -** మా "ఆర్ కే దీక్ష" సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ పనులు జరుగుతున్నాయి. ఏప్రిల్ మొదటి వారంలో మా చిత్రాన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. సిటీలోనే వంద స్క్రీన్స్ లో మా మూవీని రిలీజ్ చేయాలని అనుకుంటున్నాం. దీక్ష, పట్టుదల ఉంటే ఎవరైనా జీవితంలో ఏదైనా సాధించగలరు అని చెప్పే మంచి సందేశంతో మా మూవీని రూపొందిస్తున్నాం. అక్సాఖాన్ డ్యాన్సర్ క్యారెక్టర్ లో కనిపించనుంది. ఆమె ప్రియుడిగా సైకో క్యారెక్టర్ లో జమ్మూ కాశ్మీర్ కు చెందిన రోహిత్ శర్మ నటిస్తున్నారు. ఆయన ఈ సినిమాతో టాలీవుడ్ లో మంచి పేరు తెచ్చుకుంటారు. మా చిత్రంలో రాజ్ కిరణ్ మ్యూజిక్ చేసిన ఐదు పాటలు హిట్టయ్యాయి. మధు ప్రియ 3 పాటలు, గీతా మాధురి ఒక పాట పాడారు. ఈ పాటలన్నీ ఇప్పటికే మంచి ఆదరణ పొందుతున్నాయి. కిరణ్ హీరోగా నటిస్తున్నాడు. ఆయన ఈ మూవీలో భీముడి పాత్రలో చెప్పిన నాన్ స్టాప్ 1 మినిట్ డైలాగ్ హైలైట్ అవుతుంది. మా సంస్థలో నెక్స్ట్ మహిళా కబడ్డీ మూవీ నిర్మిస్తున్నాం. ఆ సినిమా విశేషాలు ఇటీవలే ప్రెస్ మీట్ లో చెప్పాం. దీక్ష సినిమా రిలీజ్ అయ్యాక మహిళా కబడ్డీ మూవీ స్టార్ట్ చేస్తాం అన్నారు.

**నటుడు రోహిత్ శర్మ మాట్లాడుతూ -** నేను జమ్ము కాశ్మీర్ నుంచి వచ్చాను. ఈ చిత్రంతో టాలీవుడ్ లో అడుగుపెడుతుండటం సంతోషంగా ఉంది. డా. ఆర్కే గౌడ్ గారికి థ్యాంక్స్ చెబుతున్నా. ఈ సినిమాలో అక్సాఖాన్ ప్రియుడి పాత్రలో నటిస్తున్నాను. డ్యాన్సర్ గా ఎదగాలని ప్రయత్నించే ఆమెను వేధించే సైకో లవర్ గా కనిపిస్తాను. ఈ సినిమాతో నటుడిగా నాకు మంచి గుర్తింపు దక్కుతుందని ఆశిస్తున్నా అన్నారు.

**నటి తులసి మాట్లాడుతూ -** నేను ఈ చిత్రంలో హీరోయిన్ ఫ్రెండ్ క్యారెక్టర్ లో నటించాను. ఈ మూవీలో అక్సాఖాన్ చేసిన పర్ ఫార్మెన్స్ మీ అందరినీ ఆకట్టుకుంటుంది. హీరోగా కిరణ్ , విలన్ గా రోహిత్ శర్మ తమ నటనతో మెప్పిస్తారు. అక్సాఖాన్ చేసిన స్పెషల్ సాంగ్ కూడా ఈ మూవీకి అట్రాక్షన్ అవుతుంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.

# ఆయా షేర్ నా తొలి పాట కావడం హ్యాపీ: సుధన్



'దసరా' వంటి సూపర్‌హిట్ ఫిల్మ్ తర్వాత హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'ది ప్యారడైజ్'. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 21న రిలీజ్ కానుంది. అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఇటీవల ఈ సినిమాలోని 'ఆయా షేర్' పాట లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. ఈ పాట ప్రపంచవ్యాప్తంగా టాప్ ట్రెండ్‌లో దూసుకెళుతోందని యూనిట్ పేర్కొంది. ఈ సందర్భంగా మంగళవారం విలేకరుల సమావేశంలో ఈ పాట కొరియోగ్రాఫర్ సుధన్ మాట్లాడుతూ "దసరా' చిత్రానికి ప్రేమ్ రక్షిత్ మాస్టర్ దగ్గర అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా చేశాను. ఆ సమయంలో 'నువ్వెప్పుడు కొరియోగ్రాఫర్ అవుతావు' అని అడిగేవారు. 'సాంగ్ ఇస్తే చేస్తానని' చెప్పేవాడిని. అలా నేను కొరియోగ్రాఫర్ అవ్వాలని నిర్ణయించుకున్న తర్వాత మొదట కలిసింది శ్రీకాంత్‌గారినే. 'ఆయా షేర్' పాట కొత్తగా ఉండాలని శ్రీకాంత్‌గారు చ్పారు. సినిమాలో నానీగారి ఇంట్రో సాంగ్ ఇది. దీంతో నానీగారిని కొత్తగా చూపించాలనే ఆలోచనతో కొరియోగ్రఫీ స్టార్ట్ చేశాను. ఒక ఎడిట్ వెర్షన్ చేశాను. హుక్ స్టెప్ కూడా అద్భుతంగా కుదిరింది. దర్శకుడికి నచ్చింది. ఒక కొత్త కొరియోగ్రాఫర్‌గా నా తొలి పాటను ఇలాంటి ఒక పెద్ద ప్రాజెక్ట్‌కి చేయడం కాస్త ఒత్తిడిగానే ఉంటుంది. దర్శకుడు ఇచ్చిన చాన్స్‌కి న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే పని చేశాను. ఇప్పుడు 'ఆయా షేర్...' పాటకు వస్తున్న స్పందన సంతోషాన్నిస్తోంది. ఈ సాంగ్ తర్వాత మా నిర్మాత కొరియోగ్రఫీ గురించి అడిగి తెలుసుకున్నారు. తెలుగుతో పాటు తమిళ చిత్రాలకు కూడా చాన్స్‌లు వస్తున్నాయి" అని చెప్పారు.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254, MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI, TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY, RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154